"గొప్ప ప్రేమతో చేసే చిన్న పనులు ప్రపంచాన్ని మారుస్తాయి"



ఆగస్టు 26: మదర్ థెరీసా జయంతి

TELANGANA RISING 2047

# T-SAT టైమ్స్


E-Magazine from T-SAT NETWORK



సెప్టెంబర్ 2025


Vol. VII, Issue 39











టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

# టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



**TSAT.TV**
SEPTEMBER 2025
Vol. VII, Issue 39
http:softnet.telangana.gov.in


## ఇ-మ్యాగజైన్



"గొప్ప ప్రేమతో చేసే చిన్న పనులు ప్రపంచాన్ని మారుస్తాయి" అంటారు నోబెల్ శాంతి, భారత రత్న పురస్కారాల గ్రహీత, మానవ సేవే పరమావధిగా భావించే మదర్ థెరిసా. "జీవితం ఒక అవకాశం, దాని నుండి ప్రయోజనం పొందండి. అందమైనది, దానిని ఆరాధించండి. అది ఒక కల, సాకారం చేసుకోండి. జీవితం చాలా విలువైనది, దానిని నాశనం చేయవద్దు, దాని కోసం పోరాడండి" అనే ఆమె మాటల వెనుక ఎంతో పరమార్థముంది. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసిన ఆమె సేవలు శ్లాఘనీయమైనవి. ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను, హెచ్ఐవి/ఎయిడ్స్, కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించింది. 1910 సెప్టెంబరు 5 మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆమె చేసిన సేవలను, అదే స్ఫూర్తితో మనమూ కొనసాగిద్దాం. నిన్న వెళ్ళిపోయింది. రేపు ఇంకా రాలేదు. మనకు ఈ రోజు మాత్రమే ఉంది. మంచి పనిని ప్రారంభిద్దాం అనే ఆమె ఆలోచనలకు బాటలు వేద్దాం. .

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ: ఈసీసీఈ దినోత్సవం
- స్ఫూర్తి: రంగస్థలం, సినీ నటులు సుబ్బరాయ శర్మతో పరిచయం
- రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్ – డి అవగాహన తరగతులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: శిక్షణా పాఠాలు
- లో కాస్ట్ మోడల్ మేకింగ్: సర్క్యులేషన్ మోషన్ ప్రయోగాలు
- కరెంట్ అఫైర్స్: జూలై 2025 – అంతర్జాతీయ అంశాలు
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: డయాబెటిస్ చికిత్సలో నూతన ఆవిష్కరణలు
- రైతుమిత్ర: వానాకాలం పంటల్లో తెగుళ్ళ యాజమాన్యం
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీల ప్రాముఖ్యతలు
- వచ్చే వారం టి-సాట్ ప్రసారం చేస్తున్న కార్యక్రమాల వివరాలు


## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ: ఈసీసీఈ దినోత్సవం




పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ఈసీసీఈ డే జరుపుకోవలసిన విధి విధానాలను దిశానిర్దేశం చేసేందుకు టి-సాట్ వేదికగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కన్సల్టెంట్, వి. శివాల్కర్ రెడ్డి అన్నారు. పూర్వ ప్రాథమిక విద్యను శక్తివంతం చేయడంలో సీడీపీఓ లు, సూపర్వైజర్స్, పోషణ్ అభియాన్ సిబ్బంది, అంగన్వాడి టీచర్స్ ప్రధాన భూమికను పోషిస్తున్నందుకు శివాల్కర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. విద్యతో పాటు పోషణ కార్యక్రమాన్ని సెప్టెంబరు నుండి అమలు చేస్తున్నామని అన్నారు. ఈసీసీఈ యూనిట్ విస్తృతాధికారిణి బి. కరుణ శ్రీ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఇంతవరకు పాఠ్యాంశాలతో పాటు మౌలిక సదుపాయాలను పటిష్టపరచడంలో నిమగ్నమయి ఉన్నామని, ఇపుడు మనచుట్టూ ఉన్నవారిని అంగన్వాడి కేంద్రాలలో జరుగుతున్న కార్యక్రమాలతో అనుసంధానం చేయాలని సూచించారు. శక్తివంతమైన అభ్యాస కేంద్రంగా అంగన్వాడి కేంద్రాన్ని పటిష్టపరచాలనే కేంద్రప్రభుత్వం సూచనతో "ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్" కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ కోఆర్డీనేటర్, సాయి ప్రవీణ్ మాట్లాడుతూ ఈసీసీఈ కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం ఎలా చేయాలో వివరించారు.

### RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ లో జరుగుతున్న గ్రూప్–డి ఉద్యోగార్థులు సన్నద్ధం అవుతున్న పరీక్షలను ఉద్దేశించి టి–సాట్ నిర్వహిస్తున్న అవగాహన

Continued on page 02

### GENREAL STUDIES

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే పలు ఉద్యోగ నోటిఫికేషన్ల ఆధారంగా "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" శీర్షికన శిక్షణా కార్యక్రమాలను టి–సాట్ ప్రత్యేకంగా

Continued on page 04

### CURRENT AFFAIRS

టి–సాట్ నెట్వర్క్ కరెంట్ అఫైర్స్ లో భాగంగా ఈవారం అంతర్జాతీయ అంశాలను ప్రసారం చేసింది. అంతరిక్ష రంగంలో ఘనమైన విజయాలు నమోదు చేస్తున్న ఇస్రో జూలై

Continued on page 07

### AROGYAMITHRA

ప్రపంచంలో డయాబెటిస్ ఉన్న జనాభాగా భారతదేశం ప్రథమ స్థానంలో అతి తొందరలో నిలవబోతున్నదని ఎండోక్రినాలజిస్ట్ సీనియర్ కన్సల్టెంట్, డాక్టర్ రవి శంకర్ ఎరుకులపాటి

Continued on page 10

### RAITHUMITHRA

వానాకాలంలో ఎక్కువగా వరి దాదాపు 55 లక్షల ఎకరాలు, పత్తి దాదాపు 45 లక్షల ఎకరాలు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ

Continued on page 11

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## స్ఫూర్తి: రంగస్థలం, సినీ నటులు సుబ్బరాయ శర్మతో పరిచయం




చిన్నప్పటినుంచి నాటకాలు చూస్తూ పెరగటం, అలాగే సినిమాల ప్రభావంతో తనకు నటుడిని అవాలనే కోరిక బలంగా కలిగిందని తెలుగు నాటకరంగ, టివి, సినీ నటుడు, నాటక దర్శకుడు నంది పురస్కార గ్రహీత ఉప్పలూరి సుబ్బరాయ శర్మ అన్నారు. స్ఫూర్తి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగరీత్యా హైదరాబాద్ నగరానికి వచ్చానని, తను పని చేసిన సంస్థ వారు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా తనకు దూరదర్శన్ లో అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. రంగస్థలంపై నాటకాలు వేయడం కష్టతరమైనవని, ఆంగికాభినయాలు స్పష్టంగా ఉండాలని, సమయపాలన, సమయస్ఫూర్తి చాలా అవసరమని అంటారు సుబ్బరాయ శర్మ. తండ్రి చిత్రపరిశ్రమకు చెందిన పత్రిక నడిపేవారని, ఆ పత్రిక చదవడం ద్వారా సినిమాలవైపు దృష్టి మరలిందని అన్నారు. 1993, 1996, 1999లో టెలివిజన్ సీరియల్స్ కు నంది అవార్డులు లభించాయని పేర్కొన్నారు. తను ఇతర భాషలలో కూడా నటించానని, తెలుగులో ఇతర భాషా నటులకు డబ్బింగ్ చెప్పానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 25

- ముంబై గేట్ వే ఆఫ్ ఇండియా బాంబు పేలుళ్లలో 52 మంది మరణించారు – 2003
- తెలుగు సాహితీకారుడు సురవరం ప్రతాపరెడ్డి మరణం – 1953
- ప్రసిద్ధ ఉర్దూ కవి, కమ్యూనిస్ట్ నాయకుడు మఖ్దూమ్ మొహియుద్దీన్ మరణం – 1969
- దేవులపల్లి రామానుజ రావు (పాత్రికేయుడు, పత్రికా సంపాదకుడు) పుట్టినరోజు – 1917
- హైదరాబాద్‌లోని గోకుల్ చాట్, లుంబిని పార్కులో బాంబు పేలుళ్లు. 42 మంది మరణించారు మరియు 54 మందికి పైగా గాయపడ్డారు – 2007
- ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త మైకేల్ ఫెరడే మరణం – 1867
- గెలీలియో గెలిలి మొదటి సారిగా తాను తయారు చేసిన టెలిస్కోపు ప్రదర్శించాడు – 1609
- బంగ్లాదేశ్ కు చెందిన ప్రముఖ రచయిత్రి తస్లీమా నస్రీన్ పుట్టినరోజు – 1962
- చంద్రునిపై మొట్టమొదట కాలుమోపిన వ్యక్తి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ మరణం - 2012

## రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్ – డి అవగాహన తరగతులు




రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ లో జరుగుతున్న గ్రూప్-డి ఉద్యోగార్థులు సన్నద్ధం అవుతున్న పరీక్షలను ఉద్దేశించి టి-సాట్ నిర్వహిస్తున్న అవగాహన తరగతులకు మంచి ఆదరణ లభిస్తుంది. నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారమైన గతవారం శిక్షణా కార్యక్రమాలను పరిశీలిద్దాం. ప్రపంచ భూగోళశాస్త్రానికి సంబంధించిన సోలార్ సిస్టమ్, జియోమార్ఫాలజీ, క్లైమటాలజీ, ఓషినోగ్రఫీ మరియు కాంటినెంట్స్ పాఠాలు సమగ్రంగా నిపుణులు బోధించారు. బయోసైన్స్ లో భాగంగా హ్యూమన్ డైజెస్టివ్ సిస్టమ్, బ్లడ్ సర్క్యులేషన్, రెప్రొడక్టరీ సిస్టమ్ ఎక్స్‌క్రెటరీ సిస్టమ్ అంశాలను బోధించగా, ఇండియన్ పాలిటీలో భాగంగా సెపరేషన్ ఆఫ్ పవర్ థియరీ, సోర్స్, ఎవల్యూషన్ ఆఫ్ కాన్స్టిట్యూషన్, స్కెడ్యూల్స్, ప్రియాంబుల్ అంశాలను సమగ్రంగా వివరించారు. భారతదేశ చరిత్ర అనే అంశంలో నవీన చోళులు, ఇస్లామ్-అర-తురుష్క దండయాత్రలు, ఖిల్జీ వంశం, తుగ్లక్ వంశం వంటి పాఠాలను పరీక్షల తరహాలో నిపుణులు విపులీకరించారు

"ఆగ్రహం కలిగినప్పుడు నిగ్రహం చూపినవాడే నిజమైన బలశాలి" – గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# RRB GROUP - D 2025

| |
|---|
| RRB Group D - 2025 \| World Geography – Geomorphology (Part-1) \| T-SAT |
| RRB Group D - General Science - Biology - Blood Circulation (రక్త ప్రసరణ) (Part-1) \|\| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Source \| T-SAT |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఇస్లాం - అరబ్ - తురుష్క దండయాత్రలు (పార్ట్-1) |
| RRB Group D - 2025 \| World Geography - Geomorphology (Part-2) \| T-SAT |
| RRB Group D - General Science - Biology - Blood Circulation (రక్త ప్రసరణ) (Part-2) \|\| T-SAT |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఇస్లాం - అరబ్ - తురుష్క దండయాత్రలు (పార్ట్-2) |
| RRB Group D - Indian Polity & Constitution - Evolution Of Constitution (Part-1) \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Evolution Of Constitution (Part-2) \| T-SAT |
| RRB Group D - 2025 \| World Geography - Climatology (Part-1) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| T-SAT |
| RRB Group D - General Science – Bio.Science - Reproductive System (Part-1)(ప్రత్యుత్పత్తి వ్యవస్థ) |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానుల యుగం-బానిస వంశం (పార్ట్-1) \| T-SAT |
| RRB Group D - 2025 \| World Geography - Climatology (Part-2) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| T-SAT |
| RRB Group D - General Science – Bio.Science - Reproductive System (Part-2)(ప్రత్యుత్పత్తి వ్యవస్థ) |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానుల యుగం-బానిస వంశం (పార్ట్-2) \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Features \| T-SAT |
| RRB Group D - 2025 \| World Geography - Oceanography (సముద్ర శాస్త్రం) (Part-1) \| T-SAT |
| RRB Group D - General Science - Biology - Swasa Vyavastha (శ్వాస వ్యవస్థ) \|\| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Schedule \| T-SAT |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానుల యుగం- ఖిల్జీ వంశము \| T-SAT |
| RRB Group D - 2025 \| World Geography - Oceanography (సముద్ర శాస్త్రం) (Part-2) \| T-SAT |

“ప్రశ్నించనిదే సమాధానం దొరకదు... ప్రయత్నించనిదే విజయమూ దక్కదు” – అబ్రహం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

RRB Group D - General Science - Biology - Excretory System (విసర్జక వ్యవస్థ) || T-SAT


RRB Group D - Indian Polity & Constitution - Preamble | T-SAT

RRB Group D - 2025 | Indian History (Medieval India)-ఢిల్లీ సుల్తానులు - తుగ్లక్ వంశము (పార్ట్-1)

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 26

- మదర్ థెరిసా పుట్టినరోజు – 1910
- భారతదేశములోని మొట్టమొదటి స్వార్వత్రిక విశ్వవిద్యాలయము, డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయము హైదరాబాదు లో ప్రారంభించబడినది – 1982
- మహిళా సమానత్వ దినం
- అమెరికా ఖండాన్ని కనుగొన్న క్రిష్టోఫర్ కొలంబస్ జననం – 1451
- పోలియో వ్యాక్సిన్‌ను కనుగొన్న వైద్యుడు ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్ జననం – 1906
- రాజకీయవేత్త మరియు జంతు హక్కుల ఉద్యమకర్త మేనకా గాంధీ పుట్టినరోజు – 1956

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: శిక్షణా పాఠాలు




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే పలు ఉద్యోగ నోటిఫికేషన్ల ఆధారంగా "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" శీర్షికన శిక్షణా కార్యక్రమాలను టి-సాట్ ప్రత్యేకంగా రూపొందించి ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. ఔత్సాహిక అభ్యర్థులు అందరూ తమకు వీలైన సమయంలో, ఎక్కడైనా, ఎప్పుడైనా వీక్షేందుకు వీలుగా టి-సాట్ యాప్ లతో సహా యూట్యూబ్ లో కూడా ఈ కార్యక్రమాలను నిక్షిప్తం చేసింది. గత వారం తరగతులలో ప్రధానంగా తెలంగాణ ఎకానమీలో ప్రస్తుత ఆర్థిక స్థితి, వ్యవసాయ రంగం, పరిశ్రమలు-సేవలు మొదలైన అంశాలపై సమగ్ర విశ్లేషణ చేశారు నిపుణులు. ఇండియన్ హిస్టరీలో భాగంగా 1857 తిరుగుబాటు, సాంఘిక మత సంస్కరణలు, భారత జాతీయ కాంగ్రెస్, మితవాదులు, అతివాద యుగం వంటి పాఠాలను నిపుణులు బోధించారు. తెలంగాణ జాగ్రఫీలో నైసర్గిక స్వరూపాలు, తెలంగాణ నదులు, శీతోష్ణస్థితి, వన్య మృగ సంరక్షణ, వ్యవసాయం-అనుబంధ రంగాలు మొదలైన పాఠాలను వివరించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో భాగంగా అరిథమెటిక్-యావరేజెస్, రేషియో-ప్రొపోర్షన్, భాగస్వామ్యం, శాతాలు వంటి పాఠ్యాంశాలు ప్రసారమయ్యాయి.

"మనిషి తన చేతలతోనే గొప్పవాడు అవుతాడుగానీ జన్మతః కాదు" – చాణక్యుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# GENERAL STUDIES

| |
|---|
| Telangana Economy - Vyavasaya Rangam (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) - సాంఘిక-మత సంస్కరణోద్యమాలు (పార్ట్-1) \| General Studies for All CE |
| Telangana Geography - తెలంగాణ నదులు (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Ages (వయస్సులు) \| Gen. Studi. For All Competitive Exams \| T-SAT |
| Telangana Economy - Vyavasaya Rangam (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern) - సాంఘిక, మత సంస్కరణోద్యమాలు (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Geography - తెలంగాణ నదులు (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Ratio Proportions (Part-1) \| General Studies For All CE \| T-SAT |
| Telangana Economy - Vyavasaya Rangam (Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Ratio Proportions (Part-2) \| General Studies For All CE \| T-SAT |
| Indian History (Modern India) - Bharatha Jatheeya Congress (Part-1) \| General Studies for All CE |
| Telangana Geography - తెలంగాణ శీతోష్ణస్థితి \| General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Agriculture (Pashuposhana) (Part-4) \| General Studies for All CE \| T-SAT |
| Indian History (Modern India) - Indian National Movement (Part-2) \| General Studies for All CEA |
| Telangana Economy - Industries & Services (Part-1) \| General Studies for All Competitive Exams |
| Indian History (Modern India) - మితవాదులు (Moderates) \| General Studies for All Cmpetitive Exams |
| Telangana Geography - తెలంగాణ వన్య మృగ సంరక్షణ \| General Studies for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Partnership (P-1)(భాగస్వామ్యం) \| General Studies For All CE \| |
| Telangana Economy - Industries & Services (Part-2) \| General Studies for All Competitive Exams |
| Indian History (Modern India) - అతివాదయుగం (Extremist Era) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Geography - వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Partnership (Part-02) \| General Studies For All CE \| T-SAT |

“ఏ మనిషినైనా అతని బుద్ధి మాత్రమే నాశనం చేస్తుంది, కానీ అతని శత్రువులు కాదు” – గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## లో కాస్ట్ మోడల్ మేకింగ్: సర్క్యులేషన్ మోషన్ ప్రయోగాలు




ప్రతీ శుక్రవారం టి-సాట్ వేదికగా నిపుణ ఛానల్ లో ప్రసారమవుతున్న ఇన్నోవేషన్ అండ్ డిజైన్ థింకింగ్ కార్యక్రమాలలో భాగంగా ఈ వారం "లో కాస్ట్ మోడల్ మేకింగ్" లో సర్క్యులేషన్ మోషన్ ప్రయోగాలను చేసి చూపించారు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, ఎజిఎమ్, పి. మంజునాథ్. ముందుగా బెలూన్ అండ్ నాణెంతో సర్క్యులేషన్ మోషన్ ఏవిధంగా పనిచేస్తుందో చేసి చూపించారు. ఇంకా వృత్తాకార చలనం లేదా సర్క్యులేషన్ మోషన్ పనిచేసే విధానాన్ని, అందులో ప్రాథమిక సూత్రాల గురించి వివిధ పరికరాలను ఉపయోగిస్తూ చేసి చూపించారు. ఫోమ్ బోర్డ్, కట్టర్, స్కేలు, కత్తెర, ఎంబ్రాయిడరీ రింగ్ లను ఉపయోగించి సర్క్యులేషన్ మోషన్ పనిచేసే తీరును వివరించారు. ఏదైనా వస్తువును బలంతో నెట్టితే అది లోపలకి వెళ్ళే బలాన్ని అభికేంద్ర బలంగాను, వ్యతిరేకించే బలాన్ని అపకేంద్ర బలంగా పేర్కొంటామని వివరించారు.


## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 27

- లార్డ్ మౌంట్ బాటన్ (భారత మాజీ వైస్రాయ్) మరణం – 1979
- ఆస్ట్రేలియా క్రికెటర్ డోనాల్డ్ బ్రాడ్‌మాన్ జననం – 1908
- బ్రాడ్‌మాన్ 90 వ పుట్టినరోజు సందర్భంగా సచిన్ టెండూల్కర్ డాన్ బ్రాడ్‌మన్‌ను కలిశారు – 1998
- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ మొదటి సంచిక ప్రచురించబడింది – 1955
- భారతీయ మల్లయోధ నిపుణుడు, నటుడు ది గ్రేట్ ఖలీ పుట్టినరోజు – 1972
- ఈటీవీ తెలుగు ప్రసారాలు (టి.వి. ఛానెల్) ప్రారంభమయ్యాయి – 1995
- ప్రముఖ ఆయుర్వేద మరియు లైంగిక వ్యాధుల నిపుణుడు కంభంపాటి స్వయంప్రకాష్ మరణం – 2010
- భారతీయ సినిమా నటి సుమలత పుట్టినరోజు – 1963
- హిందీ సినిమా నేపథ్య గాయకుడు ముకేష్ మరణం – 1976

"మనకున్న దానితో సంతృప్తి పడటం ఉత్తమమే కానీ. మనకున్న జ్ఞానం చాలనుకోవడమే అజ్ఞానం" – డా.సర్వేపల్లి రాధాకృష్ణన్


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## కరెంట్ అఫైర్స్: జూలై 2025 – అంతర్జాతీయ అంశాలు




టి-సాట్ నెట్వర్క్ కరెంట్ అఫైర్స్ లో భాగంగా ఈవారం అంతర్జాతీయ అంశాలను ప్రసారం చేసింది. అంతరిక్ష రంగంలో ఘనమైన విజయాలు నమోదు చేస్తున్న ఇస్రో జూలై ప్రయోగాల సమగ్ర సమాచారం ఇందులో ఉంటుంది. ఉపరితలం నుండి ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణిని ఎవరు పరీక్షించారు, ఇటీవల రష్యాకు సమీపంలో సంభవించిన భూకంపం, తదనంతర పరిణామాలేంటి, ఇక సుంకాలు, యుద్ధాలు అంటూ అమెరికా అధ్యక్షుడు చేస్తున్న హడావుడిలో జూలై మాసంలోని పరిణామాలు, అలాగే అమెరికాలో ఆవిర్భవించిన కొత్త పార్టీ వివరాలు, చారిత్రాత్మక భారత-యూకే అగ్రిమెంట్ దేన్లో కుదిరింది, ఐక్యరాజ్యసమితి తాజా అంశాలు, యూఎస్ డాలర్ – గోల్డ్ కు సంబంధించిన అంశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరిగిన తాజా పరిణామాల్ని ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోవచ్చు.

## CURRENT AFFAIRS

| |
|---|
| Current Affairs - International Issues (July - 2025) (Part-1) \| T-SAT |
| Current Affairs - International Issues (July - 2025) (Part-2) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 28

- బషీర్బాగ్ కాల్పుల సంఘటన వార్షికోత్సవం – 2000
- ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రారంభమైంది – 1919
- ప్రముఖ రచయిత, నటుడు మరియు నాటక కర్త భమిడిపాటి కామేశ్వరరావు మరణం – 1958
- భాగ్యశ్రీ సాతే చెస్‌లో గ్రాండ్ మాస్టర్‌గా నిలిచిన తొలి మహిళ – 1986
- ఫేస్‌బుక్ ముఖ్య ఆపరేటింగ్ అధికారిణి షెరిల్ శాండ్‌బర్గ్ జననం – 1969
- డి.వి.నరసరాజు (రంగస్థల నటుడు, రచయిత మరియు దర్శకుడు) మరణం – 2006
- తెలుగు సినీ నటుడు సుమన్ పుట్టినరోజు – 1959
- శ్రీలంక క్రికెట్ క్రీడాకారుడు లసిత్ మలింగ పుట్టినరోజు – 1983

"అపజయాల్ని తప్పటడుగులు అని ఎప్పుడూ అనుకోకండి, ఎందుకంటే అవే భవిష్యత్తులో మనమేం చేయకూడదో తెలిపే పాఠాలు" – అబ్దుల్ కలాం

రాధాకృష్ణన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగాల నోటిఫికేషన్ల వివరాలు

## ఉద్యోగాలు :

- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ లో సెక్షన్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్ , క్లర్క్, అడిషనల్ డైరెక్టర్ తదితర పోస్టులు
- రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డ్ లో సెక్షన్ ఆఫీసర్ పోస్టులు
- హోం శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరోలో గ్రేడ్–2 జూనియర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ పోస్టులు
- ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో డైరెక్టర్, సెక్షన్ ఆఫీసర్, ప్రైవేట్ సెక్రటరీ, జేఈ, పర్సనల్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీస్ లిమిటెడ్ లో రెసిడెంట్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు
- ఇండియా ఎగ్జిమ్ బ్యాంక్ లో ఆఫీసర్ పోస్టులు
- పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ఫీల్డ్ ఇంజినీర్, ఫీల్డ్ సూపర్ వైజర్ తదితర పోస్టులు
- రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ లో ఐటీ సూపర్ వైజర్, ఎస్ఎపి ఇంజినీర్ పోస్టులు
- తిరుచిరాపల్లి – ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ట్రేడ్స్ మ్యాన్ పోస్టులు
- న్యూఢిల్లీ – సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులో స్టాటిస్టికల్ క్లర్క్, అసిస్టెంట్ పబ్లిక్ హెల్త్ ఇన్స్పెక్టర్, మేషన్ తదితర పోస్టులు
- ఉత్తర్ ప్రదేశ్ – న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ట్రేడ్, డిప్లొమా, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ పోస్టులు
- ఆర్మ్డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ లో మెడికల్ ఆఫీసర్ పోస్టులు

“ఎంత ఎక్కువకాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం” – అంబేద్కర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగాల నోటిఫికేషన్ల వివరాలు

## ఉద్యోగాలు :

- తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో మెడికల్ ఫ్యాకల్టీ పోస్టులు
- మెదక్ – ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జూనియర్ మేనేజర్, డిప్లొమా టెక్నీషియన్ తదితర పోస్టులు
- చత్తీస్గఢ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఫ్యాకల్టీ, ఆఫీస్ అసిస్టెంట్ తదితర పోస్టులు

## ప్రవేశాలు :

- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ – కామన్ అడ్మిషన్ టెస్ట్(క్యాట్)లో పీజీ ప్రవేశాలు

## చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 29

- పాప్ గాయకుడు మైఖేల్ జాక్సన్ జననం – 1958
- జాతీయ క్రీడా దినోత్సవం
- ప్రముఖ భారత హాకీ ఆటగాడు ధ్యాన్‌చంద్ పుట్టినరోజు – 1905
- కాజీ నజ్రుల్ ఇస్లాం (బెంగాలీ విప్లవాత్మక రచయిత) మరణం – 1976
- తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి జననం – 1863
- తెలుగు భాషా దినోత్సవము
- అణు పరీక్షలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం – 2009
- రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డును సచిన్ టెండూల్కర్ అందుకున్నారు – 1998
- తెలుగు చిత్ర నటుడు అక్కినేని నాగార్జున పుట్టినరోజు – 1959
- నందమూరి హరికృష్ణ మరణం (తెలుగు దేశం పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యుడు, నటుడు) – 2018
- కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే జన్మదినం – 1926

"ఏదైనా విషయం గురించి కలలు కనడం సులభం, చాలా కఠినంగా కష్టపడితేనే దాన్ని సాధించుకోగలం" –

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ఆరోగ్యమిత్ర: డాయాబెటిస్ చికిత్సలో నూతన ఆవిష్కరణలు



ప్రపంచంలో డయాబెటిస్ ఉన్న జనాభాగా భారతదేశం ప్రథమ స్థానంలో అతి తొందరలో నిలవబోతున్నదని ఎండోక్రినాలజిస్ట్ సీనియర్ కన్సల్టెంట్, డాక్టర్ రవి శంకర్ ఎరుకులపాటి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో భాగంగా "డయాబెటిస్ చికిత్సలో నూతన ఆవిష్కరణలు" అనే అంశంపై మాట్లాడుతూ మనం తినే తిండి, చేయని వ్యాయామాలు, సరైన నిద్ర లేకపోవడం, స్మోకింగ్, ఉద్యోగాల నిర్వహణ వంటి అంశాలు భారత్ లో డయాబెటిస్ ఎక్కువగా రావడానికి కారణాలుగా రవి శంకర్ పేర్కొన్నారు. డయాబెటిస్ వలన శరీరంలో ఎన్నో రకాల సమస్యలు ఏర్పడి మొత్తం సమాజం నిర్వీర్యం అయే అవకాశం ఉందని చెప్పారు. డయాబెటిస్ వస్తే మాత్రం నియంత్రణ చేసుకునేందుకు ప్రయత్నం చేయాలని, సరైన ఆరోగ్య పద్ధతులు పాటించాలని అన్నారు. అలాగే డయాబెటిస్ ప్రారంభ లక్షణాలు, టైప్ 1 టైప్ 2 డయాబెటిస్ మధ్య తేడాలు, నియంత్రణలో లేకపోతే వచ్చే సమస్యలు, రెగ్యులర్ గా రక్తంలో చక్కెర పరీక్షలు అవసరమా? డయాబెటిస్ చికిత్సలో కొత్త పరికరాలు, ఇన్సులిన్స్ ఎలా సహాయపడతాయి మొదలైన విషయాలను వివరించారు.

## చరిత్రలో ఈ రోజు– ఆగస్టు 30

- అదృశ్యమైన అంతర్జాతీయ దినోత్సవం
- పరమాణు కేంద్రక నమూనాను కనుగొన్న భౌతిక శాస్త్రవేత్త ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ జననం – 1871
- ప్రముఖ పారిశ్రామికవేత్త, బిర్లా గ్రూపుల అధినేత కృష్ణ కుమార్ బిర్లా మరణం – 2008
- తెలుగు సినీ నటి జమున పుట్టినరోజు – 1936
- ఎస్.టి.ఎస్ –41–డి డిస్కవరీ స్పేస్ షటిల్ తన మొదటి ప్రయాణాన్ని మొదలు పెట్టి రోదసీలోనికి వెళ్ళింది – 1984
- రాజకీయ నాయకుడు, సామాజిక కార్యకర్త జికె మూపనార్ మరణం – 2001
- అమెరికన్ టెన్నిస్ ఆటగాడు ఆండీ రాడిక్ పుట్టినరోజు – 1982
- ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పరిటాల రవి జననం - 1958

## రైతుమిత్ర: వానాకాలం పంటల్లో తెగుళ్ళ యాజమాన్యం – సూచనలు



వానాకాలంలో ఎక్కువగా వరి దాదాపు 55 లక్షల ఎకరాలు, పత్తి దాదాపు 45 లక్షల ఎకరాలు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. టి. కిరణ్ బాబు తెలియజేశారు. తెలంగాణలో వరి, పత్తి తర్వాత ఎక్కువగా పప్పు దినుసులు సాగు చేస్తున్నారని, అదేవిధంగా వానాకాలం పంటలలో కంది, పెసలు, శనగ, నువ్వులు, మిర్చి, ఇతర పంటల సాగు వాటికి వచ్చే తెగుళ్లు నివారణ చర్యలు, యాజమాన్య పద్ధతులలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే ఒకే పంటను వేయకుండా పంట మార్పిడి, కూరగాయల సాగు, పుల్ల తోటలు సాగు చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా పాత రకం విత్తనాలు కాకుండా కొత్త రకం విత్తనాలు వాడకం వాటికి విత్తనోత్పత్తి, అనువైన రసాయన ఎరువులు వాడాలని రైతులకి సలహాలు, సూచనలు అందించారు. అదేవిధంగా రైతులు వానాకాలంలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చన్నారు.

"మన జీవితమే మనకు ఉపాధ్యాయుడు, అది నిరంతరం మనకు పాఠాలు నేర్పుతూనే ఉంటుంది" – బ్రూస్‌లీ

All Rights

# చరిత్రలో ఈ రోజు – ఆగస్టు 31

- పారిస్ లో జరిగిన కారు ప్రమాదంలో వేల్స్ యువరాణి లేడీ డయానా మృతి చెందింది – 1997
- మాజీ ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రామన్ మెగసెసే జననం – 1907
- మరియా మాంటిస్సోరి పుట్టినరోజు (ఇటాలియన్ విద్యావేత్త - మాంటిస్సోరి విద్యను కనుగొన్నారు) – 1870
- అమృత ప్రీతమ్ (భారతీయ రచయిత) జయంతి – 1919
- సినీగీత రచయిత, సాహితీకారుడు ఆరుద్ర జననం – 1925
- హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జననం – 1864
- చెన్నమనేని రాజేశ్వరరావు జన్మదినం – 1923
- మలేషియా స్వాతంత్ర్య దినోత్సవం – 1957
- ట్రినిడాడ్ మరియు టొబాగో స్వాతంత్ర్య దినోత్సవం – 1962
- మాజీ భారత క్రికెట్ క్రీడాకారుడు జవగళ్ శ్రీనాథ్ పుట్టినరోజు – 1969
- ప్రముఖ చిత్రకారుడు బాపు మరణం – 2014
- అమెరికా నటుడు రిచర్డ్ గేర్ పుట్టినరోజు – 1949
- వెస్ట్ఇండీస్ కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు క్లైవ్ లాయిడ్ పుట్టినరోజు – 1944
- భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణం - 2020



"ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం" –

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ప్రత్యక్ష కార్యక్రమాలు

సెప్టెంబర్ 01st Rythumithra

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 02nd Horticulture

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 03rd Saagu Chattalu

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 05th  Aarogya Mithra

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 06th Vyavasayam

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 07th  Spoorthy

11:00AM – 12:00PM



"మనిషి తన చేతలతోనే గొప్పవాడు అవుతాడుగానీ జన్మతః కాదు" – చాణక్యుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ప్రత్యేక ప్రసారాలు: నిపుణ

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు

VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు

GS FOR ALL COMPETITIVE EXAMS

12:00PM – 01:00PM 03:00PM – 04:00PM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు

CURRENT AFFAIRS 01:30PM – 02:00PM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు

DR. BRAOU 02:00PM – 03:00PM

సెప్టెంబర్ 04th MANO MITHRA 04:00PM – 05:00PM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు

RRB GROUP-D 5:00PM – 05:30PM

05:30PM – 06:00PM 06:00PM – 06:30PM

06:30PM – 07:00PM సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు

IBPS 07:00PM – 07:30PM 07:30PM – 08:00PM

08:00PM – 09:00PM

## ప్రత్యేక ప్రసారాలు: విద్య

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు RRB GROUP-D

05:00AM – 05:30AM 05:30AM – 06:00AM

06:00AM – 06:30AM 06:30AM – 07:00AM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు IBPS

07:00AM – 07:30AM 07:00AM – 08:00AM

08:00AM – 09:00AM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు SIET

10:00AM - 10:30AM 10:30AM - 11:00AM

12:30PM - 01:00PM 01:55PM - 02:25PM

02:40PM - 03:10PM 03:35PM - 04:05PM

04:10PM - 04:40PM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 06 వరకు NMMS

11:00AM - 11:30AM 11:30AM - 12:00PM

సెప్టెంబర్ 07th AAROGYAMITHRA 11:00AM - 12:00PM

సెప్టెంబర్ 07th MANOMITHRA 12:00PM – 01:00PM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు DR. BROAU 01:00PM – 01:55PM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు CURRENT AFFAIRS

03:10PM – 03:35PM

సెప్టెంబర్ 01 నుంచి సెప్టెంబర్ 07 వరకు

GS FOR ALL COMPETITIVE EXAMS

05:00PM - 05:30PM 05:30PM - 06:00PM

09:00PM - 09:30PM 09:30PM - 10:00PM

సెప్టెంబర్ 01st Spoorthy 06:30PM – 07:30PM

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live

YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork

LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork

Follow us on X https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play

DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET